ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-07-2025,శుక్రవారం

## తెలంగాణకు భారీ వర్షసూచన

.బంగాళాఖాతంలో అల్పపీడనం, అరేబియా సముద్రం నుంచి ద్రోణి ప్రభావం

.పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు

.అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు



**జూలై25,**తెలంగాణలో మళ్లీవర్షాలు ముంచెత్తుతున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తుండగా,రాబోయే నాలుగు రోజులు కూడా వర్షాలు కొనసాగనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.పలు జిల్లాల్లో హెచ్చరికలు జారీ చేసిన అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బంగాళాఖాతంలో అల్పపీడనం,అరేబియా సముద్రం నుంచి ద్రోణి ప్రభావంఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తుండగా,అరేబియా సముద్రం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది.దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై వర్షాలు కురుస్తున్నాయి.పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది.ప్రత్యేకించి శుక్రవారం >>2

## రాజస్థాన్ లో విషాదం. పైకప్పు కూలి ఐదుగురు చిన్నారులు మృతి



**జూలై25,**రాజస్థాన్ లో విషాదసంఘటన జరిగింది.ఓ స్కూల్ పై కప్పు కూలి పోవడంతో ఐదుగురు చిన్నారులు మరణించారు.శిథిలాలకింద మరో 60 మంది విద్యార్థులు చిక్కుకున్నారు. స్కూలు భవనం శిథిలావస్థకు చేరుకున్నా.అధికారులు ఈ భవనాన్ని వాడడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం రాజస్థాన్ లోని ఝాలవర్ లోని ఓ స్కూల్ లో వందలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. హఠాత్తుగా స్కూల్ పైకప్పు కూలిపోవడంతో స్పాట్లోనే ఐదుగురు చిన్నారులు మరణించారు. శిథిలాల కింద 60 మంది పిల్లలు చిక్కుకునిపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు, అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది చిన్నారులకు తీవ్రమైన గాయాలు అయినట్లుగా తెలుస్తున్నది.ఈ ఘటన ఝాలవర్‌లోని ఓ స్కూల్‌లో జరిగింది, అక్కడ ఐదుగురు చిన్నారులు మృతి చెందారు.పైకప్పు కూలడంతో 60 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయారు, పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

## దుర్గమ్మ ఆలయంలో నేటినుండి శ్రావణమాసం ఉత్సవాలు





### .ఆగస్టు 8న వరలక్షివ్రతం
### .ఆగస్టు 8 నుండి 10 వరకు 3 రోజులపాటు పవిత్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి:దుర్గమ్మవారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగుల ందరూ ఇఓ వికె శీనా నాయక్ నేతృత్వంలో గురువారం ఆషాడ మాసం సారెనందించారు. ఆలయ వైదిక బృందరు.4,25,000లతో 40గ్రాముల బంగారు హారాన్ని సారెతో పాటుఅందించారు .వేదమంత్రాలు, మేళతాళాలు, మంత్రపఠనాలతోడోలు,సన్నాయిలతో శ్రీఅమ్మవారి కీర్తనలను పలికిస్తూ దుర్గమ్మవారికి ఆషాడమాసం చివరిరోజు సారెను అందించారు.కార్యక్రమంలో ఇఓ వికె శీనానాయక్ ఇతర అధికారులు ,వైదిక బృందం,అధికారులు,ఉద్యోగులుపాల్గొన్నారు.చివరి రోజు వెల్లువెత్తిన భక్తబృందాలు:ఆషాడ మాసం చివరిరోజు అమావాస్య నాడు దుర్గమ్మవారికి సారెను అందించడానికి భక్త బృందాలు వెల్లువెత్తాయి.నూతన యాగశాలలో చండీహోమములు ప్రారంభంచండీహోమం,విఘ్నేశ్వర,సరస్వతి,తదితరహో మాది క్రతువులు దేవస్థానంలో శ్రీకృష్ణ,రాదమూర్తులు వేంచేసియున్న ప్రాంతంలో నూతనంగా నిర్మాణమైన యాగశాలలో 8 నుండి నిర్వహించడం వేదోక్తంగా గురువారం ప్రారంభించారు.ఆగస్టు పవిత్రోత్సవాలు: దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు8 నుండి10వరకు 3 రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా మూడు రోజులు ఆర్జితసేవలు అన్నిరద్దు,చేస్తున్నా మన్నారు.-ఆగస్టు8న వరలక్ష్మి వ్రతం:ఇఓ 22న దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు8న వరలక్ష్మి వ్రతం ఏకాంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా దుర్గమ్మవారు వరలక్ష్మి వ్రతం సందరర్భగా వరలక్ష్మి దేవిగా భక్తులను అనుగ్రహిస్తారన్నారు. సామూహిక వరలక్ష్మి వ్రతాలు:ఆగస్టు 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తామన్నారు. రు.1500 ఉభయంతో ఆర్జిత సేవగా ఉదయం 7నుండి నిర్వహిస్తామన్నారు.ఉచితంగా వ్రతంలో పాల్గొనే భక్తులకు ఉదయం 10.30నుండి 11వరకు సామూహిక ఉచిత వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయని భక్తులు పాల్గొని దుర్గమ్మవారి అనుగ్రహానికి పాత్రులవ్వాలన్నారు.పాల్గొనదలచిన భక్తులు ఆగస్టు 18నుండి దరఖాస్తులు ఇస్తామన్నారు.ఆగస్టు16న శ్రీకృష్ణాష్టమి వేడుకలు:దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు 16 శ్రీకృష్ణాష్టమి నిర్వహిస్తామని ఇఓ తెలిపారు

## శ్రీ లక్ష్మికి షాక్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు





**జూలై25,**తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి ఓ ఎదురు దెబ్బ తగిలింది. ఓబుళాపురం అక్రమ ఖనిజ తవ్వకాల కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలని ఆమె దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది.ఈనిర్ణయం తో ఆమెకు న్యాయపరంగా తాత్కాలికంగా షాక్ తగిలినట్లయింది. నిర్దోషిగా ప్రకటించాలన్న పిటిషన్ తిరస్కరణ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి ఇటీవల హైకోర్టును ఆశ్రయించి,ఓబుళాపురం మైనింగ్ కేసులో తాను నేరానికి సంబంధం లేనట్టుగా ప్రకటించాలంటూ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఇప్పటికే ఆమెను ఈ కేసులో నిందితురాలిగా పేర్కొన్న నేపథ్యంలో,ఈ పిటిషన్‌కు ఎటువంటి ఆధారాలున్నాయని భావించక పోవడంతో కొటి వేసింది.సీబీఐ విచారణ కొనసాగే అవకాశం హైకోర్టు తాజాతీర్పుత శ్రీలక్ష్మి పైసీబీఐ >>2

## తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా - జూలై 27న కొత్త తేదీ




**జూలై25,27న జరగనుంది** కీలక భేటీ 2025 జూలై 25వ తేదీన జరగాల్సిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం, మంత్రుల ఢిల్లీ పర్యటన నేపథ్యంలో వాయిదా పడింది. ఈ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగాల్సి ఉండగా,కొన్నిఅనివార్య కారణాలతో ఆదివారానికి వాయిదా వేయడం జరిగింది.సచివాలయంలో ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కావాల్సిన క్యాబినెట్ భేటీకి సంబంధించి అన్ని ఏర్పాట్లుపూర్తయ్యాయి.అయితే,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,వాకిటి శ్రీహరి ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంకు హాజరవుతుండటంతో సమావేశాన్ని వాయిదావేయాల్సి వచ్చింది.అధికార వర్గాల ప్రకారం, ఈ సమావేశాన్ని జూలై 27 (ఆదివారం), మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమావేశంలో ఏ అంశాలు చర్చకు రావచ్చు? ప్రజా సంక్షేమ పథకాల సమీక్ష రైతు బంధు, రైతు బీమా, కంటి వెలుగు వంటి పథకాల అమలుపై సమీక్ష పథకాల క్రియాన్వయనలో లోపాలపై చర్చ, సవరణలపై నిర్ణయాలు,నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి,పాలమూరురంగారెడ్డి, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల ప్రగతి నివేదిక,అనుబంధ వ్యవసాయ వనరుల వినియోగం, ఉద్యోగ నియామకాలు ఖాళీల భర్తీ,ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలపై సమీక్ష,నూతన పోస్టుల ఏర్పాటు, నియామక ప్రక్రియ వేగవంతం చేయాలనే అంశంపై చర్చ,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,బడ్జెట్ వ్యయాల సమీక్ష,ఆదాయ వనరుల పెంపుపై మార్గదర్శక నిర్ణయాలు,సామాజిక మాధ్యమాల్లో స్పందనలు, సమావేశం వాయిదాపడటం సామాజిక >>2

## యూరియా కోసం రైతుల తిప్పలు



**జూలై25,ఖమ్మంజిల్లా** చింతకాని మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోడౌన్ ఎదుట యూరియా కోసం రైతులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు.నిలబడే ఓపిక లేక క్యూలైన్లో చెప్పులు పెట్టి మరీ పడిగాపులు కాస్తున్న రైతుల వ్యతలను పట్టించుకునే నాథుడు కరువయ్యారు.ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో రైతుల పరిస్థితి ఇలా ఉంటే,మరి రాష్ట్రంలో ఎంతఅధ్వాన్నంగా ఉందో అని రైతులు విమర్శిస్తున్నారు.వర్షాకాలం వచ్చి, విస్తారంగా వర్షాలు కురుస్తున్నా ఇప్పటివరకు రైతులకు యూరియా అందడంలేదు. వేకువజామున నుంచే యూరియా కోసం గోడౌన్ల ఎదుట చెప్పులను క్యూలైనులో పెట్టి ఎదురుచూస్తున్నారు.ఇదంతా అబద్దం: రేవంత్రెడ్డి యూరియా కోసం రైతులు లైన్లో నిలబడ్డట్టు,చెప్పులను లైన్లో పెట్టినట్లు,యూరియా ఎరువులు తమకు దొండం లేదని సోషల్ మీడియాలో ఆర్టిఫిషయల్ షార్టేజ్ క్రియేట్ చేసి,చూపిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు.ఇవన్నీ అసత్యాలని,వీటిని నమ్మవద్దని తెలిపారు.మేం రైతుపక్షంగా పాలించేవారమని,రైతుల అవసరాలను ఎప్పటి కప్పుడు తీరుస్తున్నట్లు రేవంత్రెడ్డి చెప్పారు.ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

## ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి: సిఎస్



**జూలై25,విజయవాడ:**రాష్ట్రంలో ఆగస్టు15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునే విధంగా లక్షాయాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ జిల్లా కలక్టర్లు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్, సిటీ గ్యాస్ పంపిణీ నెట్ వర్క్‌కు సంబంధించిన అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పి4 కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి మార్గదర్శకాలు ద్వారా దత్తత చేసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6 లక్షల 57వేల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవడం జరిగిందని అన్నారు. మిగతా లక్షయాన్ని కూడా త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు 15లక్షల బంగారు కుటుంబాలను తీసుకోవాలని అదే విధంగా నీడ్ అసెస్మెంట్ సర్వేను ఆగష్టు 5వ తేదీ లోగా పూర్తి చేయాలని కలక్టర్లను ఆదేశించారు.బంగారు కుటుంబాల దత్తతను వేగవంతం చేయండి-కలెక్టర్లకు సిఎస్ విజయానంద్ ఆదేశాలు ఇప్పటికే బంగారు కుటుంబాలను,మార్గ దర్శకులను గుర్తించినందున మార్గదర్శులచే బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లు ఆదేశించారు.రాష్ట్రంలో సుమారు 540 వరకు కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను గుర్తించి అన్ని శాఖలకు పంపడం జరిగిందని వాటి గురించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వాటి లక్ష్య సాధనకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.రానున్న కలక్టర్ల సమావేశంలో కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల పై ప్రత్యేకంగా చర్చించడం జరుగుతుందని కావున దీనిపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు.తదుపరి అనంతపురం,చిత్తూరు,కడప,సత్యసాయి,తిరుపతి జిల్లాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ >>2

## మాల్దీవుల్లో మోదీకి ఘన స్వాగతం పలికిన అధ్యక్షుడు ముయిజ్జు




**జూలై25,ప్రధాని నరేంద్ర మోదీ** తన విదేశీ పర్యటనల శ్రేణిలో భాగంగా బ్రిటన్ పర్యటన తర్వాత మాల్దీవులకు వెళ్లారు. శుక్రవారం మాల్దీవుల రాజధానిలో ల్యాండ్ అయిన మోదీకి,ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, ప్రముఖ మంత్రులతో కలిసి స్వాగతం పలికారు.ఈ పర్యటన రెండు రోజుల పాటు సాగనుండగా,మోదీ మాల్దీవుల60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.ద్వైపాక్షిక చర్చలకు శ్రీకారంఈ పర్యటనలో ప్రధాని మోదీ,మాల్దీవుల నాయకత్వంతో భద్రత,ఆర్థిక సహకారం,వాణిజ్య ఒప్పందాలు వంటి కీలక అంశాలపై చర్చలు జరపనున్నారు.భారతదేశం మరియు మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.గతంలో భారత్‌మాల్దీవుల మధ్య ఉద్రిక్తతలు గత కొంత కాలంగా మాల్దీవులు చైనా ప్రభావానికి లోనై, భారత్‌తో సంబంధాల్లో వెనుకడుగు వేశాయి.భారత రక్షణ దళాలను దేశం విడిచిపెట్టాలని చెప్పడమే కాక, భారత సహకారంతో జరుగుతున్న కొన్ని అభివృద్ధి పనులను నిలిపివేయడం వంటి నిర్ణయాలు తీసుకుంది. దీంతో భారత్‌లోని పర్యాటకులు మాల్దీవులకు వెళ్లేందుకు నిరాకరించారు.దీంతో మాల్దీవుల టూరిజం భారీగా తగ్గిపోయింది.బంధాల పునరుద్ధరణకు ముయిజ్జు ప్రయత్నాలు ఈ పరిణామాల నేపథ్యంలో మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు తన వైఖరిని సవరిస్తూ,భారత్‌తో బంధాలను పునరుద్ధరించేందుకు ముందుకొచ్చారు.2024లో భారత్ పర్యటనకు వచ్చిన ఆయన,మోదీకి మాల్దీవులకు రావాలని స్వయంగా ఆహ్వానం పలికారు.ఇప్పుడు మోదీ పర్యటనకు వెళ్తుండటంతో,ద్వైపాక్షిక సంబంధాల్లో కొత్త శకం ప్రారంభమయ్యే అవకాశముంది.

## అఖిలపక్ష భేటీతో ఆందోళనలకు బ్రేక్

**జూలై25,**బీహార్ ఓటరు జాబితా సవరణ,పహల్గాం ఉగ్రదాడి,ఆపరేషన్ సిందూర్ వంటి వివాదాస్పద అంశాలపై పార్లమెంట్‌లో తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్నాయి.విపక్షం అయిన ఇండియా కూటమి ఎంపీలు వాయిదా తీర్మానాలపై చర్చించాలంటూ ఆందోళనలు చేపడుతూ,గడిచిన నాలుగు రోజులుగా సభ కార్యకలాపాలు నిలిచిపోయాయి.ఉభయ సభలు ప్రారంభమైన వెంటనే వాయిదా పడటం నెలకొన్న పరిస్థితి.ఈ నేపథ్యంలో,లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్షాల మధ్య సమన్వయం కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రతిపక్ష నేతలకు ప్రశ్నోత్తరాల సమయంలో అర్థవంతమైన చర్చలు జరగాలని, సభ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని స్పీకర్ కోరారు.ఉభయసభలు ప్రారంభమైన నిమిషాల్లోనే వాయిదా పడుతున్నాయి.దీంతో సభలో నిరసనలకు బ్రేక్ వేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఇవాళ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు సహకరించాలని ప్రతిపక్ష నాయకులను స్పీకర్ కోరినట్లు తెలిసింది.దీంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని ప్రతిపక్ష ఎంపీలు చెప్పినట్లు సమాచారం.దీంతో సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలూ సజావుగా సాగనున్నాయని సమాచారం.పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారతీయ సైనిక దళాలు పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్చేపట్టిన విషయం తెలిసిందే.పాక్‌లో ఉన్న 9 ఉగ్రస్థావరాలను ఆ ఆపరేషన్ సమయంలో నేలమట్టం చేశారు.అయితే పార్లమెంట్‌లో ఆఅంశం పైచర్చించేందుకు కేంద్రం డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే.జూలై28వతేదీ నదీని పై చర్చచే పట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది.ఇందుకోసంలోక్‌సభ,రాజ్యసభలో 16 గంటల పాటు చర్చించేందుకు సమయాన్ని కేటాయించింది.

## యశ్ దయాల్‌పై మరో కేసు నమోదు



**జూలై25,**ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌లో ఆర్సీబీ జట్టు తరఫున అద్భుతమైన బౌలింగ్ జట్టుకు విజయాన్ని అందించిన స్టార్ బౌలర్ యశ్ దయాల్‌కు వరుస చిక్కులు ఎదురవుతున్నాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్ కు చెందిన ఓ యువతి చేసిన ఫిర్యాదుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా రాజస్థాన్ కుచెందిన మరోయువతి యశ్ పైశారీరక, మానసిక వేధింపుల ఆరోపణలు చేస్తూ సంచలనం రేపింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం-మొదటిసారిగా జైపూర్‌లో జరిగిన ఓ ఐపీఎల్ మ్యాచ్ సందర్భంలో తాను యశ్ దయాల్‌నుకలిసినట్లు పేర్కొంది. క్రికెట్‌లో కెరీర్‌కి మార్గదర్శకత ఇస్తానని నమ్మించి, సలహాల పేరుతో సీతాపూర్‌లోని ఓహోటల్‌కు పిలిపించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించింది. అంతటితో ఆగకుండా, తర్వాత రెండేళ్ల పాటు బ్లాక్‌మెయిల్ చేస్తూ పలు సందర్భాల్లో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆమెపేర్కొంది. జీవిత ఖైదులైంగిక వేధింపులు మొదలైనప్పుడు ఆ అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైతే క్రికెటర్‌కు కనీసం 10 ఏళ్లు లేకపోతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. ఇది కేవలం క్రిమినల్ కేసు మాత్రమే కాకుండా, అతడి క్రికెట్ కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే ఉత్తరప్రదేశ్ కేసుతో పాటు ఇప్పుడు రాజస్థాన్ కేసు కూడ ఉండడంతో, యశ్ పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. బీసీసీఐ, ఆర్సీబీ ఫ్రాంచైజీ ఈ ఆరోపణల పైఇంకా అధికారికం గా స్పందించలేదు. కానీ క్రికెట్ వర్గాల్లో ఈ వ్యవహారం పెద్ద దుమారమే రేపుతోంది. ఇలాంటి ఆరోపణలు ఆటగాడి వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా, మొత్తం జట్టు ప్రతిష్టను కూడా దెబ్బతీసే అవకాశం ఉంది.

# ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు



**జూలై25,నరేంద్ర మోదీ** భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. తాజాగా, ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. జూలై 25, 2025 నాటికి ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 4,708 రోజులు పూర్తి చేసుకున్నారు. దీంతో, దేశానికి ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నరేంద్ర మోదీ నిలిచారు. ఇందిరా గాంధీ 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా పనిచేశారు. ఈ ఘనత సాధించిన వారిలో దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అగ్రస్థానంలో ఉన్నారు. మోదీ ఎన్నికల విజయాలు, ఇతర రికార్డులు నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ(2019, 2024) భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో, వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత జవహర్‌లాల్ నెహ్రూ, నరేంద్ర మోదీలకు దక్కింది. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా కూడా మోదీ రికార్డుకెక్కారు. లోక్‌సభలో రెండుసార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా ఆయన చరిత్ర సృష్టించారు. 1971లో ఇందిరా గాంధీ తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా మోదీ నిలిచారు. ఈ విజయాలు ఆయన నాయకత్వ పటిమకు, ప్రజాదరణకు నిదర్శనం. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా దీర్ఘకాలం కొనసాగిన అరుదైన ఖ్యాతి నరేంద్ర మోదీకే చెందుతుంది. 2001 అక్టోబర్ 7న తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ, 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో కొనసాగారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన 2002, 2007, 2012 ఎన్నికల్లో బీజేపీని విజయపథంలో నడిపించారు. అలాగే, 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా కమలం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. దాంతో, దేశంలో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులందరిలో వరుసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీపక్ష నేతగా ఎన్నికైన ఏకైక నాయకుడిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఈ ఘనతలు ఆయన రాజకీయ జీవితంలో మైలురాళ్లుగా నిలుస్తాయి. నరేంద్రమోదీ సాధించిన ఈ రికార్డులు భారత రాజకీయ చరిత్రలో ఆయన స్థానాన్ని మరింత సుస్థిరం చేశాయి. రాబోయే కాలంలో ఆయన మరిన్ని విజయాలు సాధిస్తారా? మీ అభిప్రాయం ఏమిటి?

## తెలంగాణకు భారీ వర్షసూచన

>> శనివారం వర్షపాతం మరింత పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు బయట సంచరించవద్దని సూచిస్తున్నారు. హైదరాబాద్ సహా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ముసురు వర్షాలు కురుస్తుండగా, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు తెలంగాణలో ఇప్పటివరకు 836 ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక వర్షపాతం నమోదైనప్రాంతాలు:కౌటాల(కుమురంభీం, ఆసిఫాబాద్)-6.5సెం. మీ. లోనవెల్లి, (సిర్పూర్(టి))-5.7సెం. మీ, బెజ్జూరు-5.2 సెం. మీ. యెల్కపల్లి (పెంచికులపేట మండలం)-3.0 సెం. మీ, అశ్వారావుపేట (భద్రాద్రికొత్తగూడెం)-2.6సెం. మీ, ఉధృతంగాప్రవహిస్తున్నవాగులు, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, భూపాలపల్లి జిల్లాల్లో కిన్నెరసాని, ముర్రేడు, తాలిపేరు, జిల్లేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు లోలెవల్ వంతెనలు నీట మునిగిపోయాయి. ఖమ్మం జిల్లాలోని చిన్నమండవ గ్రామానికి చెందిన పశువుల కాపరులు వరద పెరిగిన సమయంలో ఓ లంకలో చిక్కుకున్నారు. వారిని బృందం మరియు పోలీసులు పడవల సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వర్ష సూచన ఉన్న జిల్లాల వివరణ శుక్రవారం (ఇవాళ):కామారెడ్డి, మెదక్, జనగామ, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్. శనివారం:రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఆదివారం:కామారెడ్డిమెదక్, సంగారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్. సోమవారం:పైన పేర్కొన్న జిల్లాలకు తోడు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయి. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు కీలక ఆదేశాలు వర్షాల తీవ్రత దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దిల్లీలో పర్యటిస్తున్న సీఎం, గురువారం సీఎంవో అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. చెరువులు, వాగులు పొంగిపొర్లే ప్రాంతాల్లో ప్రజలను ముందుగా అప్రమత్తం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

### తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా - జూలై 27న కొత్త తేదీ

>> మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. శ్రీ (మాజీ ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫారాలపై కొంతమంది వినియోగదారుల ప్రతిసారీ కీలక సమావేశాలకు ముందే మంత్రులు ఢిల్లీకి వెళ్లిపోవడం ఎందుకు?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో, మరికొంతమంది పౌరులు సమావేశాన్ని వాయిదా వేసినా సరే, పూర్తి మంత్రివర్గం సమగ్రంగా చర్చ చేయాలనే ఆలోచన మంచి" అని అభిప్రాయపడుతున్నారు.

### శ్రీ లక్ష్మికి షాక్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు

>> జరుపుతున్న విచారణ మరింత బలపడే అవకాశం ఉంది. గతంలో కోర్టు ఆమెను నిందితురాలిగా గుర్తించిన నేపథ్యంలో, ఇప్పుడు పునర్విమర్శ పిటిషన్ కూడా తిరస్కరించడంతో, ఆమె పాత్రపై మరిన్ని ఆధారాలు వెలుగులోకి రాగలవు.

### ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి: సిఎస్

>> నెట్ వర్కుకు సంబంధించిన అంశాలపై సిఎస్ విజయానంద్ ఆయా జిల్లాల కలక్టర్లు ఇతర అధికారులతో సమీక్షించారు. ఆగస్టు మొదటి వారంలో సీఎం సమీక్ష, బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశం ఈసమావేశంలో రాష్ట్ర ప్రణాళికా మరియు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ పై ఆగస్టు మొదటి వారంలో ముఖ్యమంత్రి సమీక్షించనున్నారని కావున బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అదే విధంగా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లకు సంబంధించి 540 ఇండికేటర్లను గుర్తించి అన్ని జిల్లాలకు వివరాలను తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఆజాబితా సిపిఓల వద్ద ఉందని కావున వెంటనే సిపిఓ, జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా అధికారులకు తెలియజేసి వాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని చెప్పారు.

# వార్ 2 ట్రైలర్ చూసారా!




**జూలై25,**వార్ 2 చిత్రాన్ని ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. యువ దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ భారీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం సినిమా విడుదలకు సన్నాహాలుజరుగుతున్నాయి. ట్రైలర్ హైలైట్స్ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న తరుణంలో, మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ పూర్తిగా యాక్షన్ ప్యాక్‌డ్‌గా ఉందని సినీవర్గాలు చెబుతున్నాయి. ట్రైలర్‌లో హీరోలిద్దరి అద్భుతమైన డైలాగ్‌లు, అలాగే ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా, యంగ్ టైగర్ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ఒకటి అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఎవరూ చేయలేని పనిని నేను చేసి చూపిస్తాను. ఎవరూ పోరాడలేని యుద్ధాన్ని నేను పోరాడుతాను" అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈడైలాగ్ ఎన్టీఆంపాత్ర యొక్క తీవ్రతను, అతడి బలమైన సంకల్పాన్ని తెలియజేస్తోంది. కీలక పాత్రలు యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ చిత్రంలో, హృతిక్ రోషన్ తన కబీర్ పాత్రలో తిరిగి రానున్నారు. ఆయన పాత్ర ఈ యూనివర్స్‌లో ఇప్పటికే ప్రేక్షకులకు సుపరిచితం. మరోవైపు, తారక్ ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆయన పాత్ర సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తుందని, హృతిక్‌తో ఆయన చేసే పోరాటాలు సినిమాకు హైలైట్‌గా ఉంటాయని అంచనా వేస్తున్నారు. వీరితో పాటు, ప్రముఖ నటి కియారా అద్వానీ కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆమె పాత్ర సినిమా కథాగమనంలో ఎలాంటి మలుపులు తిప్పుతుందో చూడాలి. మొత్తానికి, ఈ త్రయం కలిసి సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని ఆశిస్తున్నారు.

## తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్ ను కొట్టేసిన సుప్రీంకోర్టు



**జూలై25,** ఏపీ విభజన చట్టం సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనచేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పిటిషన్ ను ఉన్నత ధర్మాసనం డిస్మిస్ చేసింది. 2022లో పొఫెసర్ పురుషోత్తంరెడ్డి ఏపీ విభజన పునర్విభజను చేయాలని సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు. జమ్మూకాశ్మీర్లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టారని పిటిషన్లో ఆయన పేర్కొన్నారు. దీన్ని పరిశీలించిన కోర్టు ఈ పిటిషన్ను అనుమతిస్తే ఇతర రాష్ట్రాల వాళ్ల పిటిషన్లు వరదల్లా వస్తాయని వ్యాఖ్యానిస్తూ, పిటిషన్ను డిస్మిస్ చేసింది సుప్రీంకోర్టు. పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్26 ప్రకారంపునర్విభజన జిల్లా చేయాలని పిటిషన్ వచ్చిన్నది, కానీ న్యాయస్థాన అభిప్రాయాను సారం అదిఅసంపూర్ణంగా ఉండి, 170(3)ఆధారంగా చట్టబద్ధంగా ఆమోదించలేరని స్పష్టం చేశారు. ఈఅసంపూర్ణత రోడ్డువల్ల అంతర్గత ఆందోళన తెరస్తుందని, విధానాత్మక అసంబద్ధత బయటపెడుతుందని తీర్పులో పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ లో 2022చేయబడిన విషయం కు టించేట్లు మారుతుందని, అది రెండు వేర్వేరు కట్టడాలకు పరస్పరం అన్వయించవద్దని పేర్కొన్నారు

# ఓటీటీలోకి నవీన్ చంద్ర షో టైమ్




**జూలై25,**నవీన్ చంద్ర, కామాక్షి భాస్కర్ల, నరేష్ విజయ కృష్ణ, రాజా రవీంద్ర ప్రధాన పాత్రల్లో నటించిన "షో టైమ్" చిత్రం జూలై 4న థియేటర్లలో విడుదలైంది. ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర సమర్పణలో స్కైలైన్ మూవీస్ ప్రొడక్షన్ పతాకంపై కిశోర్ గరికపాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించగా, శ్రీనివాస్ గవిరెడ్డి మాటలు రాశారు. ఇప్పటికే గత నెలలో బ్లైండ్ స్పాట్స్, ఎలెవన్ వంటి థ్రిల్లర్ చిత్రాలతో అలరించిన నవీన్ చంద్ర, షో టైమ్ తో మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. ఈ చిత్రం థియేటర్లలో ఫర్వాలేదనిపించుకుంది. ఇప్పుడు కేవలం రెండు వారాలకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. కథా నేపథ్యం సూర్య (నవీన్ చంద్ర), శ్రుతి (కామాక్షిభాస్కర్ల) తమ పాపతో సంతోషంగా జీవిస్తుంటారు. ఒక రోజు రాత్రి, అపార్ట్‌మెంట్‌లో నివసించే కుటుంబాలన్నీ కలిసి పార్టీ ఏర్పాటు చేసుకుంటాయి. అదే సమయంలో పెట్రోలింగ్‌కు వచ్చిన సీఐ లక్ష్మీకాంత్ (రాజా రవీంద్ర) మరియు అతని అసిస్టెంట్‌తో సూర్యకు వాగ్వాదం జరుగుతుంది. మిడ్‌నైట్ పార్టీలు సివిక్ సెన్స్ లేకుండా నిర్వహించడంపై సీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తాడు. మరుసటి రోజు, సూర్య కూతురి మెడలో గొలుసు లాక్కెళ్లే దొంగను అడ్డుకునే ప్రయత్నంలో, అతను ప్రమాదవశాత్తు మరణిస్తాడు. అతని మృతదేహాన్ని ఎవరికీ కనిపించకుండా ఇంట్లో దాస్తారు. ఈలోగా, రాత్రి జరిగిన గొడవ కారణంగా పోలీసులు మరోసారి సూర్య ఇంటికి వస్తారు. అదే సమయంలో సూర్య అత్తమామలు కూడా అక్కడికి బయలుదేరతారు. ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో తెలియక, సూర్య లాయర్ వరదరాజులు (నరేష్) సహాయం కోరతాడు. అనుకోకుండా జరిగిన హత్య నుండి సూర్య బయటపడ్డాడా? సూర్యపై పగబట్టిన పోలీసులు అతన్ని ఎలాంటి వేధింపులకు గురిచేశారు? సరదాగా స్నేహితులతో జరుపుకున్న మిడ్‌నైట్ పార్టీ వల్ల సూర్య ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటి? వీటి నుండి అతను ఎలా బయటపడ్డాడు? అనేది మిగతా కథ. విశ్లేషణ ఒకటి రెండు రోజుల్లో జరిగే కథ నేపథ్యంలో ఈ సినిమాలో థ్రిల్లర్ స్టోరీని వీలైనంత వినోద ప్రధానంగా చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, ప్రథమార్థం నిదానంగా సాగడం కాస్త బోర్ కొట్టించినా, క్లైమాక్స్ దగ్గరకు వచ్చేసరికి మంచి సస్పెన్స్‌తో సీటులో కూర్చోబెడతారు. ఒక చిన్న పొరపాటు జరిగినా మధ్య తరగతి మనుషులు ఎలా తడబడతారు, భయపడతారు అనేదాన్ని ఈ చిత్రం బాగా చూపించింది. మాటలు కూడా ఆకట్టుకుంటాయి. ఈ సినిమా రెగ్యులర్‌గా వచ్చే ఓటీటీల్లో కాకుండా సన్ నెక్స్ట్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. మంచి థ్రిల్లర్ కావాలనుకునే వారికి ఈ షో టైమ్ చిత్రం మంచి కిక్ ఇస్తుంది. నవీన్ చంద్ర నటన, కథనం, మరియు ఉత్కంఠభరితమైన సన్నివేశాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలు. కుటుంబంతో కలిసి చూడదగ్గ ఒక మంచి థ్రిల్లర్ చిత్రంగా దీనిని చెప్పవచ్చు.

# ఇండోబ్రిటన్ ఫ్రీ ట్రేడ్ ఒప్పందం ఏపీ రైతులకు వరం

**జూలై25,**చారిత్రాత్మక ఇండోబ్రిటన్ ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జూలై 2324, 2025 తేదీల్లో బ్రిటన్‌లో రెండు రోజుల పర్యటన సందర్భంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి ఇండోబ్రిటన్ ఫ్రీ ట్రేడ్ ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం 2030 నాటికి ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్కు చేర్చే లక్ష్యాన్ని నిర్దేశించింది. 202324లో 55 బిలియన్‌గా ఉన్న వాణిజ్యం ఈ ఒప్పందం ద్వారా రెట్టింపు కానుంది. ఆక్వా రైతులకు ప్రయోజనాలు ఈ ఒప్పందం భారతదేశం నుండి బ్రిటన్‌కు ఎగుమతిఅయ్యే 99 ఉత్పత్తులపై సుంకాలను తొలగించింది, ఇందులో ఆక్వా ఉత్పత్తులు ప్రధానమైనవి.



ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని ఆక్వా రైతులు బ్రిటన్‌లోని 5.4 బిలియన్ సీఫుడ్ మార్కెట్‌లో సులభంగా చోటు సంపాదించనున్నారు. ఈ సుంకాల తొలగింపు వల్ల రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. జాక్‌ఫ్రూట్, మిల్లెట్స్, ఆర్గానిక్ హెర్బ్స్ వంటి ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు కూడా మార్కెట్ అవకాశాలు పెరుగుతాయి. బ్రిటిష్ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపు ఈ ఒప్పందం ద్వారా బ్రిటన్ నుండి భారత్‌కు దిగుమతి అయ్యే 90 ఉత్పత్తులపై సుంకాలు తగ్గించబడ్డాయి. స్కాచ్ విస్కీపై సుంకం 150నుండి 75 కి, 2035 నాటికి 40 కి తగ్గనుంది. అలాగే, లగ్జరీ కార్లపై సుంకం 100 నుండి 10 కి తగ్గించబడుతుంది, దీనివల్ల రోల్స్ రాయిస్, బెంట్లీ వంటి బ్రాండ్లు భారత్‌లో సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయి. కింగ్ చార్లెస్ తో సమావేశం పర్యటనలో భాగంగా, మోదీ జూలై 24, 2025న నార్ఫోక్‌లోని సాండ్రింగ్‌హామ్ ఎస్టేట్లో కింగ్ చార్లెస్ ని కలిశారు. ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా మోదీ కింగ్ చార్లెస్‌కు సోనోమా డోవ్ ట్రీ మొక్కను బహుమతిగా అందించారు. ఈ మొక్క అలంకార ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది మరియు పూర్తి చెట్టుగా మారడానికి రెండు దశాబ్దాల సమయం పడుతుంది. ఈ సమావేశం ఇరు దేశాల సాంస్కృతిక, దౌత్య సంబంధాలను బలోపేతం చేసింది. యువ క్రికెటర్లతో సమావేశం మోదీ మరియు స్టార్మర్ లండన్‌లోని బకింగ్‌హామ్ స్ట్రీట్ క్రికెట్ హబ్లో యువ క్రికెటర్లతో సమావేశమయ్యారు. క్రికెట్ కేవలం ఆట కాదని, ఇది ఇరు దేశాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే జీవన విధానమని మోదీ అన్నారు. ఈ సమావేశం ప్రజల మధ్య సంబంధాలను మరింత బలపరిచింది. పహల్గామ్ దాడి ఖండన మోదీ మరియు స్టార్మర్ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై రెట్టింపు వైఖరులకు తావు లేదని, ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసే వారిని అనుమతించరాదని మోదీ పేర్కొన్నారు. ఈ దాడిని ఖండించిన బ్రిటన్ ప్రభుత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మాల్దీవుల పర్యటన బ్రిటన్ పర్యటన తర్వాత, జూలై 2526, 2025న మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవంలో అతిథిగా పాల్గొననున్నారు. ఈ పర్యటన భారత్‌మాల్దీవుల దౌత్య సంబంధాలను బలోపేతం చేస్తుంది.

# ఐసీసీ నిబంధనలపై మైఖేల్ వాన్ తీవ్ర విమర్శలు!



**జూలై25,**ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో రిషబ్ పంత్ ప్రదర్శన, ఆయన గాయం గురించి మైఖేల్ వాన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. రిషబ్ పంత్ గాయపడ్డప్పటికీ తన సమర్థతను ప్రదర్శిస్తూ అద్భుతమైన అర్ధ సెంచరీ చేయడం, అతనికి మద్దతుగా వాన్ వ్యాఖ్యానించడం, క్రికెట్ నిబంధనలపై విమర్శించడం కీలకంగా నిలిచాయి. ఈ టెస్టులో పంత్ కాలి వేలికి గాయమైనా ధైర్యంగా బరిలో నిలిచాడు. 37 పరుగుల వద్ద రెండోరోజు ఇన్నింగ్స్‌ను కొనసాగించిన పంత్ చివరకు 54 పరుగులు చేశాడు. 75 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో రిషబ్ పంత్ చేసిన ఆ అర్ధ సెంచరీ గాయాన్ని తలచుకుంటే సాధారణ విషయం కాదు. గాయం తర్వాత కూడా 28 బంతులు ఆడుతూ 17 పరుగులు సాధించడం ఒక సాహసోపేతమైన ప్రదర్శనగా చెప్పవచ్చు. బ్యాటింగ్ లేదా బౌలింగ్‌కు అనుమతి ఇవ్వడం ఈ నేపథ్యంలో ప్రముఖ బ్రిటిష్ వార్తా సంస్థ ది టెలిగ్రాఫ్‌కు రాసిన కాలమ్‌లో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ స్పందిస్తూ, టెస్టుల్లో గాయపడిన ఆటగాళ్లకు ప్రత్యామ్నాయంగా పూర్తిస్థాయి బాట్స్‌మెన్ లేదా బౌలర్‌ను కచ్చితంగా అనుమతించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం క్రికెట్‌లో గాయపడిన ప్లేయర్‌కి ఫీల్డింగ్ చేసే ఓ సబ్‌స్టిట్యూట్‌ను మాత్రమే అనుమతిస్తున్నారు. కానీ బ్యాటింగ్ లేదా బౌలింగ్‌కు అనుమతి ఇవ్వడం లేదని, ఇది అన్యాయం అని వాన్ అన్నారు. పంత్ ఉదాహరణను చూపిస్తూ వాన్ చెప్పారు, ఏంటంటే, పంత్ బ్యాటింగ్ చేసేందుకు పూర్తిగా ఫిట్‌గా లేదని, పరుగెత్తలేకపోయాడని గుర్తు చేశాడు. దాంతో గాయం మరింత తీవ్రతరమయ్యేదని పేర్కొన్నారు. ఆలోచించాల్సిన విషయం ఏంటంటే అతను (పంత్) వికెట్ కీపర్‌గా ప్రత్యామ్నాయంగా ఆడేందుకు అనుమతి ఇచ్చారని కానీ బ్యాటింగ్, బౌలింగ్ చేయడానికి అనుమతి ఇవ్వలేదని ఇది కొంచెం వింతగా ఉందన్నారు. డాక్టర్ ధ్రువీకరించే గాయాలైన సందర్భంలోఇలా జరిగే ఏకైక ఆట క్రికెట్ మాత్రమేనని క్రికెట్ ఇప్పటికీ చీకటి యుగంలో ఉందని తాను భావిస్తున్నానని మాజీ కెప్టెన్ పేర్కొన్నారు. పాత నియమాల వల్ల మ్యాచ్ నాలుగు రోజులు ఓ జట్టు పది మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి ఉంటుందని, కాబట్టి ఆ ప్రభావాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఒక ఆటగాడు వెన్నుగాయం, కండరాల ఒత్తిడితో బాధపడితే ఆడలేదని, స్కానింగ్, డాక్టర్ ధ్రువీకరించే గాయాలైన సందర్భంలో ప్రత్యామ్నాయంగా మరో ఆటగాడిని తీసుకునే సౌలభ్యంగా ఉండాలన్నారు. వాస్తవానికి క్రికెట్‌లో గతంలో బై రన్నర్‌కు అవకాశం ఉండేది. కానీ, ఈ రూల్ ను దుర్వినియోగం చేస్తున్నారంటూ ఐసీసీ 2011 అక్టోబర్ 1న రద్దు చేసింది. అయితే, కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌కు మాత్రం ఐసీసీ అవకాశం ఇచ్చింది. కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్ ప్రకారం, ఆటగాడి తలకు తీవ్ర గాయమైతే అతని స్థానంతో మరో ఆటగాడిని ఆడించేందుకు అవకాశం ఉంటుంది.

# కేటీఆర్‌కు కామారెడ్డిలో ఘన స్వాగతం



**జూలై25,**భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున నిర్వహిస్తున్న లింగంపేట్ ఆత్మగౌరవ గర్జన సభకు బయల్దేరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు కామారెడ్డి జిల్లాలో ఘనస్వాగతం లభించింది. ఆయన సభకు హాజరుకావడానికి లింగంపేట మండలానికి బయల్దేరిన సందర్భంలో కామారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ఘనంగా ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో, డప్పులు, పూలవర్షం, పార్టీ జెండాలతో కార్యకర్తలు సందడి చేశారు. స్థానిక నాయకులు పెద్దఎత్తున పాల్గొని కేటీఆర్ కు పూలమాలలతో ఘనసన్మానం చేశారు. మహిళలు సాంప్రదాయ బాటలో స్వాగతం పలికారు.